REGD. NO. A. 18

ఏడి ప్రతి 0-20 న. పై

శుక్రవారం 20-10-61

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 33 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 42

## మితభాషణాల మధుర

మధుర అఖిలభారత కాంగ్రెస్ సమావేశం కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికకు, జాతీయ సమైక్యత తీర్మానానికి గాకుండ, మితభాషణలకు ఒక ప్రత్యేకత వహించింది. గతసంవత్సరం పూనా ఏ. ఐ. సి. సి. లో 120 ఉపన్యాసాలలో 10 లక్షలకు మించిన పదాలుదొర్లినవి. దుర్గాపూరులో 20 ఉపన్యాసాలు తగ్గినా, పదాలు 10 లక్షలకు తగ్గలేదు. మధురలోమాత్రం ఉపన్యాసాలు 59 కి, మాటలు 4 లక్షల 20 వేలకు తగ్గిపోయినవి. ఇందులో ప్రధాని, కాంగ్రెస్ అధ్యక్షుడు మూడేసిసార్లు, ధేబర్, సుబ్రహ్మణ్యం ఒక్కొక్కసారి మాట్లాడారు. అల్గురాయ్‌శాస్త్రి, హనుమంతయ్య, కృష్ణమీనన్, మొరార్జీ లేకపోవడంవంటివి ఈ పరిమితభాషణలకు కారణమంటారు. కాని నాడారు గారి గాలి కాంగ్రెస్ మహాసభకుతగలడం ఈ మితభాషణలకు ఎందుకు కారణం కాగూడదు? టెలిగ్రాఫ్ ఆఫీసుమాత్రం లక్ష పదాలను పత్రికలకు పంపింది. ఉపన్యాసాలకు, వార్తలకు, అంటే మొత్తం మధురకాంగ్రెస్‌కు 5 లక్షలు ఖర్చయింది.

# డాక్టరు గోపాలరెడ్డి ఎలక్షన్ ప్రచార ప్రారంభం

## "లోక్‌సభలో మీప్రతినిధిగా, వీలుంటే మంత్రిగా వుండుటకు ఆశీర్వదించండి" - కావలి, కోవూరు పర్యటనలో విజ్ఞప్తి

★

## 3 వ ప్రణాళికలో కావలికాల్వ: నవంబరులో శంకుస్థాపన

"లోకసభకు ప్రప్రథమపర్యాయం నేనుపోటీజేయ నిశ్చయించాను. కాంగ్రెస్ అభ్యర్థిత్వానికి దరఖాస్తు వేశాను. బహుశా నేనే అభ్యర్థిగా నిర్ణయింపబడగలను. లోకసభలో మీ ప్రతినిధిగా వుండుటకు, వీలుంటే మంత్రిగా వుండుటకు, అశీర్వదించండి" అని కేంద్ర వర్క్సు శాఖామాత్యులు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు కావలి పార్లమెంటు నియోజకవర్గ ఓటర్లకు విజ్ఞప్తి జేశారు. శ్రీ గోపాలరెడ్డి 15 తేది తన ఎలక్షన్ ప్రచారం ప్రారంభించారు. కావలి, కోవూరుతాలూకాలలో పర్యటించారు. ప్రణాళికల ప్రాశస్త్యాన్ని వివరించారు. ఆ ప్రయత్నంలో కాంగ్రెస్‌తో సహకరించవలసిందిగా విజ్ఞప్తిజేశారు. మహిమాన్వితమైన నెహ్రూ నాయకత్వాన్ని దేశసౌభాగ్యం కొరకు నిల్పవలసిందిగా కోరారు.

"గోపాలరెడ్డిగారికి ఇంకా నాలుగు సంవత్సరాలు రాజ్యసభ సభ్యత్వం వున్నది. వారు ఇప్పుడు పోటీజేయవలసిన అవసరంలేదు. కాని ప్రజలముందు నిలబడి, వారి విశ్వాసాన్ని పొంది, ఎన్నికకావాలని వారి సంకల్పం. విశాలహృదయులైన శ్రీ గోపాలరెడ్డిగారిని గెల్పించడం మనకు గౌరవం" అని జిల్లా కాంగ్రెస్‌అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి విజ్ఞప్తిజేశారు. "కేంద్రంలో మంత్రికాగల శ్రీ గోపాలరెడ్డిగారు అభ్యర్థిగావడం మీ అదృష్టం" అని వెలిబుచ్చారు, జిల్లాపరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి.

తాను కావలికాల్వకు వ్యతిరేకుడనని జరిగిన దుష్ప్రచారాన్ని ఖండిస్తూ, ఆ ప్రచారాన్ని నమ్మినందుకు విచారాన్ని వెలిబుస్తూ, శ్రీ గోపాలరెడ్డి–"నేను కావలి కాల్వకు సుముఖుణ్ణి, అది రావాలనేవాణ్ణి; ప్రయత్నం చేస్తున్నవాణ్ణి" అని ఉద్ఘాటించారు. కావలికాల్వ మూడవప్రణాళికలో చేర్చబడిందనీ, నవంబరులో శంకుస్థాపన జరుగగలదని శ్రీ గోపాలరెడ్డి ప్రకటించారు.

శ్రీ గోపాలరెడ్డి పర్యటన 15 తేది కావలి తాలూకా గౌరవరంలో ప్రారంభమైంది. కావలితాలూకాలోని తాళ్లపాళెం, జలదంకి, అగ్రహారం, బ్రాహ్మణక్రాక, సోమవరప్పాడు, కొత్తపాళెం, గుడ్లకొన, లక్ష్మీపురం ఖండ్రిక, అయ్యపురెడ్డిపాళెం, కలిగిరి, రాజాపాళెం; కోవూరుతాలూకాలోని పార్లపల్లి, విడవలూరు, ఊటుకూరు, ముదివర్తి, కోగూరు, పోడేగుంట, తేగుంటపాడు, ఇనమడుగు, పొడ్డువారిపాళెం, కమ్మపాళెం, కొడవలూరు, కోవూరు గ్రామాలలో పర్యటించారు.

గోపాలరెడ్డిగారు పోయిన ప్రతి గ్రామంలో ప్రజలు వుత్సాహంగా ప్రేమాభిమానాలతో స్వాగతమిచ్చారు; సత్కరించారు; పంచేశాలు విన్నారు. గోపాలరెడ్డిగారి వైఖరిలో, ఉపన్యాసాలలోగూడా యెంతో మార్పు కనుపించింది. "మావద్ద పాతాళభైరవి లేదు" "ఓట్లకు నోట్లురావు" అనే 1952 ఎన్నికల్లోని ఈనాడు గోపాలరెడ్డిగారి మాటలలో వెతికినా కనుపించవు. ప్రజల అందోళనలకట్ల యెంతో సానుభూతి, పరిస్థితులు వివరించడంలో యెంతో సహనత, నమ్రత, ప్రజల హృదయాలను చూరగనగల వాదపటిమ, నేర్పు వారి ప్రతిపలుకులో ప్రస్ఫుటించినవి.

వివిధ ప్రదేశాలలో, వివిధ సమస్యలపై గోపాలరెడ్డిగారు వెలిబుచ్చిన అభిప్రాయాలను దిగువ యిస్తున్నాము.

### మహిమాన్వితమైన నెహ్రూ నాయకత్వం

ప్రతి పదిలోను అపూర్వమైన, మహిమాన్వితమైన ప్రధాని శ్రీ నెహ్రూ నాయకత్వా



నికి శ్రీ గోపాలరెడ్డి జోహారు అర్పించారు. స్వరాజ్యాన్ని సాధించిన నాయకత్వం గాంధీజీదైతే, సౌభాగ్యాన్ని కూర్చే నాయకత్వం శ్రీ నెహ్రూదని, ఒకవిధంగా గాంధీజీ నాయకత్వంకంటే, నెహ్రూ నాయకత్వం విశిష్టమైనది, గురుతరమైనదని శ్రీ గోపాలరెడ్డి ఉద్ఘాటించారు. ఇతిహాసాలలో, పురాణాలలో ఏ మహామంత్రిచేయని దేశ పునర్నిర్మాణ ప్రయత్నం నెహ్రూ చేస్తున్నారని; కృష్ణదేవరాయలు, అక్బరు, అశోక చక్రవర్తులు చేయనిపనిని శ్రీ నెహ్రూ చేస్తున్నారని శ్రీ గోపాలరెడ్డిగారు వెలిబుచ్చారు. అలాంటి మహోత్కృష్ట, మహిమాన్విత నాయకత్వాన్ని దేశ సౌభాగ్యంకొరకు కొంతకాలంపాటు నిలుపుకోవడం ప్రతిఒక్కరి ధర్మం అని శ్రీ గోపాలరెడ్డి విజ్ఞప్తిచేశారు.

### ప్రణాళికలు

పంచవర్ష ప్రణాళికలనుగూర్చి, పారిశ్రామికంగా దేశం ముందుకుపోవలసిన అవసరాన్నిగూర్చి శ్రీ గోపాలరెడ్డి నొక్కిచెప్పారు. మొదటి రెండు ప్రణాళికల అనంతరం ప్రజలకు కొంతశక్తి వచ్చిందని, రెండు ప్రణాళికలకు కలిపి 6,800 కోట్లుఖర్చుకాగా, ఒక్క మూడవ ప్రణాళికలో 10,800 కోట్ల వ్యయం కాబోతున్నదని, ఆ మొత్తం నాల్గవ ప్రణాళికలో 17,500, ఐదవ ప్రణాళికలో 25,000 కోట్ల రూపాయలకు పెరగబోతున్నదని, ఇది అన్యోన్యమైన ప్రయత్నమని, ప్రధాని నెహ్రూ చేస్తున్న మహాయజ్ఞమని, ఎంతో శ్రమపడి, భవ్యత సంకల్పం కాంక్షతో జరుగుతున్న ఈ ప్రయత్నంలో అందరూ భాగస్వాములు కావలసిందని, సహకరించవలసిందని శ్రీ గోపాలరెడ్డి విజ్ఞప్తిచేశారు. ప్రణాళ

—కొరవ 12-వ పేజీలో

## మంచి అవకాశము

### 10-10-61 తేది నుండి గిఫ్ట్ కూపన్ల పద్ధతి

నిర్మల స్పెషల్ కాఫీపొడి ప్యాకెట్లు మూడు సైజులలో గిఫ్ట్ కూపన్లు వేయబడును. కనుక వాడుకదార్లు యీ క్రిందివిధముగా కూపన్లు ఇచ్చినవారికి ఒక యిండియన్ పైలట్ పేనాగాని లేక యిండియన్ యెవరెడి బ్యాటరీలైటు (2 సెల్సులతో వున్నది.) గాని ఉచితముగా యివ్వబడును.

| | | | |
|---|---|---|---|
| 400 | గ్రాముల | కూపన్లు | 25 |
| 200 | ,, | ,, | 50 |
| 100 | ,, | ,, | 100 |

యీప్రకారం కూపన్లు యీ క్రింది అడ్రసుకు పంపవచ్చును.

గ్రాము : నిర్మల ఫోన్ : 280

నిర్మల కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు–నెల్లూరు

# ఎలక్షన్ సన్నాహాలు

★ ★ ★ పరిశీలకుడు ★ ★ ★

## పతనావస్థకు నిదర్శనమైన కమ్యూనిస్టు ఎన్నికల ప్రణాళిక

## అధికారానికి రాలేమని అంగీకారం: దురాక్రమణను ఖండించలేని దేశద్రోహ వైఖరి

పార్లమెంటుకు సంబంధించి 200 స్థానాలకు వివిధరాష్ట్రాల శాసనసభలకు షుమారు 500 స్థానాలకు భారత కమ్యూనిస్టుపార్టీ పోటీ చేయదలచినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

పార్లమెంటుస్థానాల విషయంలో ముఖ్యంగా కేరళ, పశ్చిమ బెంగాలు, ఆంధ్రప్రదేశ్, అస్సామ్, మద్రాసు, మహారాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాలైన ఢిల్లీ, మణిపూర్, త్రిపుర, హిమాచల్ ప్రదేశ్‌లో కమ్యూనిస్టు పార్టీ పోటీచేస్తుందట.

ఆంధ్రప్రదేశ్‌లో 20 మంది అభ్యర్థులు, పశ్చిమబెంగాలులో 21 మంది, కేరళలో 18 మంది, ఉత్తరప్రదేశ్‌లో 12, మద్రాసులో 12, బీహారులో 10, ఢిల్లీలో 3, త్రిపుర మణిపూర్‌లలో అన్ని స్థానాలు, హిమాచల ప్రదేశ్‌లో రెండో లేక మూడో పార్లమెంటు స్థానాలకు పోటీచేయదలచినట్లు తెలుస్తున్నది. పంజాబు, మహారాష్ట్ర, అస్సామ్, ఒరిస్సాలలో ఎన్నెన్ని పార్లమెంటుస్థానాలకు పోటీ చేసేది యింకా నిర్ణయంకాలేదు.

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర సమితి నవంబరు 1 నుండి 5 వ తేదివరకు గుంటూరులో సమావేశమై 150 శాసనసభ స్థానాలకు, 20 పార్లమెంటుస్థానాలకు అభ్యర్థులజాబితాను తయారుచేస్తారని తెలుస్తున్నది. మహారాష్ట్ర, ఒరిస్సా, అస్సామ్, పంజాబు రాష్ట్రాల కమ్యూనిస్టుసమితులు, యీనెలాఖరుకు తమ అభ్యర్థుల జాబితాలను రూపొందిస్తారనీ, వచ్చేనెల ప్రారంభంలో కమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యాలయం అన్నిరాష్ట్రాల జాబితాలను విడుదలచేస్తారని తెలుస్తున్నది.

### కమ్యూనిస్టుపార్టి ఎన్నికలప్రణాళిక

భారత కమ్యూనిస్టుపార్టీ తమ ఎన్నికల ప్రణాళికను ప్రకటించింది. 12 పేజీల మాటలతోకూడిన ఆ పార్టీ ప్రణాళికలో ఆశ్చర్యకరమైన విషయాలేవీ లేకపోయినప్పటికీ, అందులో కొన్ని పరిశీలించవలసిన ముఖ్యాంశాలు లేకపోలేదు. కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల వ్యూహం, ఎత్తుగడలు బహువిచిత్రంగా కనిపిస్తున్నవి. బహుళా పాత అనుభవాలను దృష్టిలోపెట్టుకొని ప్రజలను వంచించడానికి ఆ పార్టీ ప్రయత్నిస్తున్నట్లు కనపిస్తున్నది. ప్రస్తుత పరిస్థితులలో తాము అధికారంలోకి వచ్చే అవకాశాలు లేవని వారుగా గ్రహించినవారై; శాసనసభల్లోను, పార్లమెంటులోను ఎక్కువ స్థానాలు లభించకపోవాలని చూస్తున్నారు. ఇందుకు ఐక్య సంఘటనలను నిర్మించడం, కాంగ్రెసులో రహస్యంగా కొరబడి దాన్ని కూలద్రోయడం ఆ పార్టీ ఎత్తుగడగా కన్పిస్తున్నది. కాంగ్రెసు విధానాలను కాంగ్రెసే మరచిపోయిందికాబట్టి కాంగ్రెస్ ఆశయాలను కాపాడి, కాంగ్రెస్ పార్టీ ప్రముఖుల అభివాదములందుకు పూరిస్తూ చేయడం ఆ పార్టీ లక్ష్యమట. కమ్యూనిస్టుపార్టీ తనకు యీ ధర్మరక్షణాయ సిద్ధాంతం మోసంతో కూడుకొనివుంది. తమకు రాజ్యాధికారం కల్పించమని ఓటర్లను కోరకుండా, పరోక్షంగా మోసపరుస్తూ అధికారాన్ని కైవసం చేసుకోవాలనే కమ్యూనిస్టుల ఎత్తుగడ స్పష్టమౌతున్నది. కాని ప్రజ అంత కళ్లుమూసుకొని లేరు.

భూమిని పంచిపెడతామనీ; కూలిజనానికి మజూరీలు పెంచుతామనీ; రైతుల పంటలకు మంచిధర యిస్తామనీ; వినియోగదార్లకు చౌకధరలకు జీవితావసరవస్తువులన్ని లభింపజేస్తామనీ; బ్యాంకులు, జనరల్ ఇన్సూరెన్సు కంపెనీలను, ఉక్కు, యినుము, బొగ్గు యితర ఖనిజాలను; ఆయిల్, పంచదార, జనుము, తేయాకు పరిశ్రమలను; విదేశవ్యాపారాన్ని జాతీయంచేస్తామనీ, అంటే దేశంలో ప్రభుత్వరంగం, ప్రైవేటురంగం అనేవి లేకుండాచేసి, సమస్తవ్యాపారాలు ప్రభుత్వపరం చేయాలని కమ్యూనిస్టుపార్టీ చెబుతున్నది. ఎన్ని ధర్మపన్నాలు చెప్పినా, రష్యా చైనా కమ్యూనిస్టు ఆర్థికవ్యవస్థను మనదేశంలో నెలకొల్పాలనే ఆకాంక్ష కమ్యూనిస్టులకు పోలేదని యీ ప్రణాళికద్వారా స్పష్టమౌతున్నది.

—కొరవ 10-వ పేజీలో



7 తేది నెల్లూరుజిల్లా కోటలో బాలిరెడ్డిపాళెం పంచాయతీసమితివారి కుట్టుకేంద్రాన్ని ప్రారంభించి, ఉపన్యసిస్తున్న అఖిలభారత యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బ్రిజ్ మోహన్. వేదికమీద రాష్ట్రయువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జొన్నలగడ్డ రాధాకృష్ణారెడ్డిని, జిల్లా సంక్షేమాధికారిణిని చూడవచ్చు.

## ఈ వారంలో మనదేశం

### సరిహద్దు ఒప్పందం

చైనా—నేపాలు సరిహద్దుల విషయంలో ఉభయదేశాలమధ్య కుదిరిన ఒప్పందం ఆ దేశాలకే సంబంధించినదైనప్పటికీ, ఆ రెండు దేశాలు మన పొరుగుదేశాలుకాబట్టి దాని ప్రభావం మనమీదకూడ ప్రసరించక తప్పదు. ఈ ఒప్పందంలో చైనా లాభం పొందినది; నేపాలు నష్టపడింది. ఎవరెస్టుపర్వతం (సాగరమాత అని దీనిని నేపాలీయులు పవిత్రంగాను వారి జాతీయచిహ్నంగాను భావిస్తుంటారు; ఆ పర్వతం నాల్గుచెరగులు తమదేనని నేపాలీయుల అభిప్రాయం) ఉత్తరభాగం చైనా, దాని దక్షిణభాగం నేపాలు విభజించి పంచుకున్నారు. చైనా-నేపాలు సరిహద్దు చోయూ, లాసీ, మాకాలు హిమపర్వతశిఖరాలమధ్యగా వెడుతున్నది. ఈ సంధిలో చైనా-ఇండియా-నేపాలు దేశాలుకలిసే త్రిజంక్షనుల ప్రస్తావన వుండడం గమనార్హం. చైనా నేపాల్ సరిహద్దులో ముఖ్యంగా గమనించవలసిన అంశమొకటున్నది. వది యొక్క త్రిస్థానమును తెలుపరచునీమ లక్ష్యంగా చైనాతోమనకుగల సరిహద్దుల నిర్ణయం జరగాలనే భారత ప్రభుత్వ సమంజసమైన వాదమును పెకింగ్ ప్రభుత్వం తృణీకరించి నేపాలుతో తన సరిహద్దుల నిర్ణయంలో ఆదేసూత్రాన్ని చైనా పాటించడం ఆశ్చర్యకరమైనవిషయం. ఈ ఒప్పందంమీద సంతకాలు జరిపినసందర్భంలో చైనా అధ్యక్షుడు శ్రీ లియోషావీ మాట్లాడుతూ, చైనాకు దురాక్రమణ వుద్దేశ్యం లేదన్నారు. కాని 12 వేల చదరపుమైళ్ల భారతభూభాగాన్ని అక్రమంగా ఆక్రమించుకున్న చైనా అధిపతి అట్లా అనడం విచిత్రంగాలేదా? నేపాలుతో, బర్మాతో సరిహద్దు ఒప్పందాలు కుదుర్చుకొని, ఇండియా-చైనా సరిహద్దువివాదంలో తప్పంతా భారత

—కొరవ 10-వ పేజీలో


## ట్రేడ్‌మార్కు హెచ్చరిక నోటీసు




(రిజిస్టరు నెం 183044 రు)


ఇందువలన, ఇందుకు సంబంధించిన వారికందరకు ఎరుకపర్చునదేమనగా:- పై బ్రాండ్, ఇండియాప్రభుత్వ ట్రేడ్ మార్క్సు రిజిస్ట్రేషన్ క్రింద రిజిస్టరు కాబడినదనియు సదరు ట్రేడ్ మార్కు ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రములలో మేము విక్రయించు బియ్యముబస్తాలకు సంబంధించినదై వున్నదనియూ, సదరు మార్కులకు భంగము కలిగించినచో, చట్టప్రకారం చర్య తీసికొనబడుననియు హెచ్చరించడమైనది.

—దూడల రంగయ్య,

ప్రొప్రయిటర్: శ్రీ రామకృష్ణ రైస్‌ఫ్యాక్టరీ - కొడవలూరు (నెల్లూరుజిల్లా)


## అందానికి—ఆనందానికి

ఆరోగ్యానికిగూడాను



గుండాల వెంకటసుబ్బారెడ్డి అండ్ సన్సు,

చిన్నబజారు టెలిఫోన్ :: 63. నెల్లూరు



ప్రఖ్యాతిజెందిన
'బుష్'
రేడియోలు
యిచ్చట
దొరకును

**** రేడియో హౌస్ ****

(గాంధివిగ్రహం ఎదుట)

ట్రంకురోడ్డు — నెల్లూరు

ఎటువంటి రేడియో అయినను, రేడియో సాంకేతిక విద్యార్హతలు గలిగిన నిపుణులచే చక్కగా - తృప్తికరంగా బాగుచేసి యివ్వగలము.

అమ్మోనియా ఫాస్ఫేటు
(అమ్మో ఫాస్)

కేరళ ప్రభుత్వ ఫ్యాక్టరీలో తయారైన అమ్మోనియా ఫాస్ఫేటు (అమ్మో ఫాస్) మావద్ద దొరకును - పైరు యెదుగుటకు - పంటనిచ్చుటకు అద్భుతమైనఎరువు. కొత్తస్టాకుఇప్పుడేవచ్చింది.

రైతులు త్వరపడవలెను

****** మరియు మా వద్ద ******

ఎముకలపిండి-ఎముకలజివ-సూపర్‌ఫాస్ఫేటు

** ప్యాడీ మిక్చర్లు **

అన్నిపైర్ల తెగుళ్లు, చీడపురుగులకు మందులు
వాటిని వుపయోగించుటకు స్ప్రేయర్లు - డస్టర్లు దొరకును

ఆంధ్ర బోన్ మిల్లు కంపెనీ,

ఆఫీసు : నెల్లూరు (రేబాలవారిసందు) ఫోన్ : 67.
ఫ్యాక్టరీ : కొడవలూరు ఫోన్ : 3.

1962 మార్చి పరీక్షలు వచ్చుచున్నవి!
ఉత్తమ శిక్షణ! మంచి ఫలితములు

ముఖ్యముగా ఇంగ్లీషు, లెక్కలు, సైన్సులకు సాటిలేని ఉత్తమశిక్షణ

పాలిటెక్నిక్, ఇంజనీరింగు, మెడికల్ కోర్సులలో చేరుటకు ఉత్తమశిక్షణ పొంది క్లాస్‌తో ప్యాస్ కావలసిన అవసరము యీ కాలమున ఎంతయినా కలదు. కనుకనే 12 సం॥ల ట్యుటోరియల్ అనుభవముతో రూపొందించబడిన మా అత్యుత్తమ శిక్షణావిధానము, మెట్రిక్, P. U. C., S. S. L. C. 6, 7 ఫారముల విద్యార్థులకు, ముఖ్యముగా ఇంగ్లీషు, లెక్కలు, సైన్సులలో ఎక్కువ మార్కులు తెచ్చుకొనుటకు తద్వారా పై కోర్సులకు పోవుటకు చాల సహాయకారి. మా సలహాచొప్పున చదువు ప్రతి విద్యార్థి తప్పక ప్యాస్ కాగలడు. 1 ఫారం విద్యార్థికూడ శ్రద్ధచూపిన 1 లేక 2 సం॥లలో మెట్రిక్ ప్యాస్ అగును.

మెట్రిక్; S. S. L. C., P. U. C., 6, 7 ఫారములకు
ఉత్తమశిక్షణ కోరువిద్యార్థులు

శ్రీ వాణీ ట్యుటోరియల్ కాలేజి,
51, (మంటపాలు) ఆచారివీధి, నెల్లూరు

లో యిప్పటినుండి చేరవచ్చును, మార్చిక్లాసులు నవంబరు 2 నుండి ప్రారంభము.

డి. శ్రీనివాసరావు, డైరెక్టరు.
డి. వెంకట్రావు, ఎం. ఎ., ప్రిన్సిపాల్.

# ఇదీ లోకవృత్తాంతం

లోకసంచారి

## ● పెద్దలకు బుద్ధిచెప్పుటకు మరేపెద్దలైనా పూనుకుంటేతప్ప ప్రయోగాలు వెంటనే ఆగవు

## ● సిరియాలో ఏర్పడిన క్రొత్త ప్రభుత్వాన్ని అందరూ అంగీకరించుటలో మర్మమేమిటో?

అట్లీ మాస్కో చేరెను. ఆయన వెంట కొందరు బ్రిటిష్ ముఖ్యులుండిరి. బ్రిటిష్ లిబరల్ పార్టీపూర్వం నాయకుడైన వుండిన క్లెమెంట్ డేవిస్, సిల్కిన్ ప్రభువు, ప్రపంచ పార్లమెంటరీ మండలి ప్రధానకార్యదర్శియైన మాక్ ఆలిస్టర్ మహాశయుడు అట్లీ బృందంలో వుండిరి.

వీరు క్రుశ్చేవ్ పేర ఒక లేఖను తంపినారు. దాని సారాంశం :'అణుబాంబులు గావుండే అసలు క్రింద నిరాయుధీకరణ జరిపించే నిమిత్తం చర్చలు సాగించడానికై ఒక ప్రపంచ సమావేశాన్ని పిలవండి. రష్యాముఖ్యుడు ఇట్టి సమావేశాన్ని పిలిస్తే, అందులో పాల్గొనడానికి ఎవ్వరూ నిరాకరించజాలరు. ఎవరో ఒకరు ముందడుగు వేసి పిల్వవలెనుగనక మీరే పిల్వండి.'

ప్రపంచ ప్రభుత్వాన్నిగూర్చి రష్యా అధికార్లతో సంప్రదించడానికి అట్లీ బృందం మాస్కో వచ్చింది.

అట్లీ పిల్పును వినిపించుకోవడం రష్యా నియంత విధ్యుక్తధర్మం. అణ్వస్త్ర ప్రయోగాలు వద్దనుకున్నతర్వాత, ఆ ఒప్పందాన్ని తానే భగ్నంచేసెను గనక ఇట్టి సమావేశాన్ని తాను పిల్వకపోవడం సమంజసం. అణ్వస్త్ర ప్రయోగ విరమణ ఒడంబడిక జరిగినతర్వాత అమెరికాగానీ, బ్రిటన్‌గానీ ఏమాత్రం దానికి భంగం కలిగించలేదు. ఫ్రెంచివారి సహారా ప్రయోగానికి వారి సహాయం అందచేశేదు. దానిని వారు ఆమోదించలేదు, ప్రోత్సహించలేదు. అసలు, బ్రిటిష్-అమెరికాల పైచేయి అణ్వస్త్ర స్వామిత్వం వలననే అనేదివుచేత వారికి సరిసమానంగా రావలెనని ఫ్రాన్సు అణ్వస్త్ర ప్రయోగం చేసింది. అందువలన ఫ్రాన్సును బ్రిటన్-అమెరికాలు అడ్డపెట్టలేవుగనక రష్యా ఒప్పందాన్ని 'విధిలేక, అయిష్టంగా' భగ్నంచేసిందనడం కుంటిసాకు. ఈ చర్యవలన రష్యా ప్రతిష్ఠ అమితంగా దెబ్బ

—కొరవ 11-వ పేజీలో.

# మల్లె :: మందార

బైరవరసు హనుమంతరావు (బొంబయి)

మన కేంద్ర ఆర్థికమంత్రులు, మనకు స్వాతంత్ర్యము లభించినది మొదలు నలుగురు. వారి గడుసుతనమువల్లనేమి, మనదేశనాయకుడైన, ప్రధానమంత్రియైన జవాహర్లాల్ నెహ్రూగారిని అన్యదేశములలో పేరుపొందిన చేసినందువలననేమి, తరువు ప్రతిష్ఠలలో దెబ్బలుతిన్నారు. నేటి ఆర్థికమంత్రి మొరార్జీ దేశాయి గారును ఆట్టిఆదరాభావమును పొందినవారే. అందుచేత ఈమారు విదేశమును సంపాదించుకొని విదేశాలలోనేమి, లండనులోనేమి, వాషింగ్టనులోనేమి, దేశాయిగారు తనముఖ్యుని, మనముఖ్యుని – నెహ్రూగారికి ఉచితగౌరవమునొసగి ఇటీవలనే ఢిల్లీ చేరినారు.

దేశమునకై నెహ్రూగారు వలుబడిసంవత్సరములకుపైగా చేసినసేవను ఆర్థికమంత్రులు విదేశములలో నెట్టు తూలనాడ ప్రయత్నించినను, తమదేశములో రహస్యముగ నెట్టు తలికినను విదేశీయులు వారి యభిప్రాయములను పాక్షికమని తలంచుట ప్రమాదకరము.

కి. శే. ఆర్. కె. షణ్ముఖంగారు స్వరాజ్యపు మొదటి ఆర్థికమంత్రి. ఆయన నెహ్రూగారితో కాలో చింతవలసిన యంశమున ఆలోచింతక ఒకటిరెండుమాటలు అనడానికి రాజీనామా నొసగవలసివచ్చిరి.

రెండవఆర్థికమంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ గారును షణ్ముఖంగారి మార్గమును విడలవలసి యుండెను.

టి. టి. కృష్ణమాచారిగారు మూడవ ఆర్థికమంత్రి అయినాయనలనగాక, పొరబాటున, నెహ్రూగారెంతటివారను భావమును సూచించి, స్వదేశమును చేరినపిమ్మట తనపదవికి రాజీనామానొసగి లోకసభలో సామాన్య సభ్యునిగా నుండవలసివచ్చిరి.

దేశాయిగారు చాలవరకు అదృష్టవంతులు. గతసింవత్సరము అమెరికాకు వెళ్లియుండినపుడు ప్రధానమంత్రిగారియెడ అమూల్య అపవాదములను ప్రకటింప ప్రయత్నించి ఇల్లు చేరినతరువాత ఢిల్లీలో, బొంబయిలో, సూరతు – అహమ్మదాబాదు నగరములలో, స్నేహితుల సమావేశములకు గురియైరి. పండిత గోవిందవల్లభ్ పంతు గారు చనిపోయినపిమ్మట హోంమంత్రిపదవి దేశాయిగారెంతో ఆశించినను లభింపక, లాల్ బహదూర్ శాస్త్రిగారికి లభించినది. దేశాయిగారికన్నను తన స్థానమేమిటి, నెహ్రూగారిస్థానము, గౌరవము లేమిటిఅని బాగుగ జ్ఞాపకముంచుకొనుచుండును. అందుచేత దేశాయిగారు దేశమువెలుపల తన పంతమును యొక్క రకునిల్పినను, నెహ్రూగారు పనుకొనుచున్నను, అలంపకున్నను– ఈ విత, అనువిత, స్తోత్రములకు స్థానములు అనుప్రదేశములలో వణ్యాసింపబడిరి.

దేశాయిగారు ఢిల్లీలో ఆర్థికమంత్రియును

—కొరవ 11-వ పేజీలో

